అక్రమ నిర్మాణాల కూల్చివేత..

కీసర,జనవరి 10 : ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని కీసర మండల తాసీల్దార్ అశోక్ కుమార్ హెచ్చరించారు. కీసర మండలం, చీర్యాల్‌లోని సర్వేనంబర్ 58, 59లలో కొంతమంది కలిసి అక్రమ కట్టడాలు నిర్మించగా.. బుధవారం వాటిని కూల్చివేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ .. కొంతమంది ప్రభుత్వ అసైన్డ్ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి భవనాలు నిర్మిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు, కట్టడాలు చేపడితే సహించేది లేదని తాసీల్దార్ హెచ్చరించారు .

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సన్మానం

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10 : మహారాష్ట్రలో జరగనున్న నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అనురాగ్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లేశ్ అభినందించి, సన్మానించారు. ఘట్‌కేసర్ మండల పరిధి, అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అనీష్ చంద్ర, ఎం.సౌమ్య నాశిక్‌లు మహారాష్ట్రలో జరగనున్న 27వ నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపిక కావడంతో యూనివర్సిటీలో వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు. పట్టుదలతో కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు కిరణ్‌కుమార్, చిన్న శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు అండగా ఉంటా..

కుషాయిగూడలో నీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు

చర్లపల్లి, జనవరి 10 : నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, సెయింట్ జోసెఫ్ కాలనీలో చేపట్టనున్న నీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, నాయకులు పాండాల శివకుమార్ గౌడ్, నేమూరి మహేశ్‌గౌడ్, గణేశ్ ముదిరాజ్, చల్లా వీరేశం, నాగిళ్ల బాల్‌రెడ్డి, చల్లా వెంకటేశ్, చక్రపాణిగౌడ్, సారా అనిల్, కిశోర్‌గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌లతో పాటు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొనారు.

● ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అజ్మీర్ దర్గా ఉర్సు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మిలాప్‌ను మైనార్టీ విభాగం బీఆర్ఎస్ అధ్యక్షుడు మహ్మద్ బద్రుద్దీన్ ఆధ్వర్యంలో పంపించారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్, హనుమంత్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, పాండాల శివకుమార్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

● చర్లపల్లి డివిజన్ పరిధిలోని శుభోదయనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్‌తో పాటు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల ఆందోళన

చర్లపల్లి డివిజన్ గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సర్వే నం 278లో గౌడ కులస్తులకు కేటాయించిన స్థలంలో జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులు నిర్మాణాలు చేపట్టడంతో గౌడ కులస్తులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చర్లపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్‌రాజుగౌడ్, రాంచందర్‌గౌడ్, సభ్యులు రాజుగౌడ్, నర్సింహ గౌడ్, నాథం గౌడ్, రాములు గౌడ్, ప్రేమ్‌కుమార్‌గౌడ్, బాబుగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, రాములుగౌడ్, క్రాంతి గౌడ్, భానుగౌడ్, రంజిత్‌గౌడ్, రాకేశ్‌గౌడ్, సాయిరాంగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

శామీర్‌పేటలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

శామీర్‌పేట, జనవరి 10 : చదువుతో పాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని శామీర్‌పేట ఎంపీపీ ఎల్లూభాయి బాబు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్ అన్నారు. షెడ్యూల్డ్ కులాల వసతి గృహ విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడోత్సవాలు శామీర్‌పేట మినీ స్టేడియంలో బుధవారం నిర్వహించారు. ఈ క్రీడోత్సవాల్లో మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, యాప్రాల్ బాలురు, మేడ్చల్, దుండిగల్ బాలికల పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, 200 మీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి బలరామారావు, సహాయ ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీకర్‌రెడ్డి, పీడీ మురళీకృష్ణ, పీఈటీలు సత్తిరెడ్డి, రాధిక, వెంకటనారాయణ, గోపాల్‌చారి, స్వేత, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాలికల విభాగంలో..

కబడ్డీ మొదటి స్థానంలో ఎస్సీ బాలికల వసతి గృహం దుండిగల్, రెండవ స్థానంలో ఎస్సీ బాలికల వసతిగృహం మేడ్చల్, వాలీబాల్ మొదటి స్థానంలో దుండిగల్, రెండవ స్థానంలో మేడ్చల్, ఖోఖో మొదటి స్థానంలో దుండిగల్, రెండవ స్థానంలో మేడ్చల్ పాఠశాల, బాలుర విభాగంలో కబడ్డీ మొదటి స్థానంలో ఘట్‌కేసర్, రెండవ స్థానంలో యాప్రాల్, వాలీబాల్ మొదటి స్థానంలో మేడ్చల్, రెండవ స్థానంలో యాప్రాల్, ఖోఖో మొదటి స్థానంలో యాప్రాల్, రెండవ స్థానంలో మేడ్చల్ పాఠశాలలు నిలిచాయని ప్రకటించారు. అదే విధంగా లాంగ్ జంప్, షాట్ పుట్ 200 మీటర్ల రన్నింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు

నేరేడ్‌మెట్, జనవరి 10 : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలను బుధవారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఆశా ఆఫీసర్స్ కాలనీలోని అనాథాశ్రమంలో చదువుతున్న అనాథ చిన్నారులకు పుస్తకాలు, టిఫిన్స్, ఫ్రూట్స్ మరియు 25 కిలోల బియ్యం తదితర వస్తువులను అందజేశారు. నేరేడ్‌మెట్ చౌరస్తాలో ఎస్ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, రాఘవన్ ఆధ్వర్యంలో సుమారు 300మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా, చాకో, కుట్టి శ్రీనివాస్, టిక్కం, కృష్ణ, యాది, మహేశ్ మధుసూదన్‌రెడ్డి, ఆండ్రూస్, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి కృషి చేస్తాం

మల్కాజిగిరి, జనవరి 10 : మల్కాజిగిరి డివిజన్ ఆనంద్‌బాగ్‌లో జీఎన్‌వీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి శివాంక్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, జీఎన్‌వీ సతీశ్ కుమార్, కొండగౌడ్, సంపత్‌గౌడ్, కన్నా, అజాంబాయ్, సంజయ్, పార్థసారథి, యాదగిరి, నరేశ్, ఇస్తారి, ప్రసాద్‌యాదవ్, శ్రీరామ్, శ్రీధర్, శోభన్, అమర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ చౌరస్తాలో అన్నదానం చేస్తున్న నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, రాఘవన్ తదితరులు

కాలా కానూన్‌ను ఎత్తివేయాలి

శామీర్‌పేట, జనవరి 10 : కాలా కానూన్ చట్టాన్ని వెంటనే ఎత్తివేయాలని శామీర్‌పేట ఆల్ డ్రైవర్స్ యూనియన్ నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. హిట్ అండ్ డ్రైవ్ డ్రైవర్స్ చట్టాన్ని నిరసిస్తూ బుధవారం శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ చౌరస్తా వద్ద డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. లారీ, బస్సు, కారు, ఆటో అన్ని రకాల వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

జవహర్‌నగర్, జనవరి 10 : ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... అంబేద్కర్‌నగర్‌లో నివాసముండే మాలి శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె కావ్య(22) ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి పడుకున్న కావ్య బుధవారం ఉదయం లేచి చూడగా కనిపించలేదు. జవహర్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సంస్కృతి టౌన్‌షిప్‌నకు ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ

ఘట్‌కేసర్,జనవరి10 : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌కు ఉప్పల్ ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించారు. ఈమేరకు టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు,12వార్డు కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు ఆధ్వర్యంలో బుధవారం టౌన్‌షిప్‌లో బస్సుకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఉప్పల్,సికింద్రాబాద్ నుంచి సంస్కృతి టౌన్‌షిప్‌కు ప్రతిరోజు 12 ట్రిప్పులు తిప్పనున్నారని తెలిపారు. కాలనీ వాసులు, బస్సు సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు

మేడ్చల్, జనవరి 10 : మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ ఫేజ్- 1లో బుధవారం గడగడపకు శ్రీరామ అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్, నాయకులు రజినీలింగం, నరేందర్, సుధాకర్ రెడ్డి, వంశీ, కాలనీవాసులు శ్రీనివాస్, లింగం, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ తొలగించాలని నిరసన

కాప్రా, జనవరి 10 : కాప్రా డివిజన్ ఆదిత్యనగర్ కాలనీలో బోరునీటితో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్రమంగా నీటిని విక్రయిస్తున్న ప్లాంట్ వద్ద కాలనీవాసులు ఆందోళనకు దిగారు. ఆదిత్యనగర్ కాలనీవాసులు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి వారి అవసరాలు తీర్చుకుంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో బోరునీటితో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని వాటర్‌ప్లాంట్‌ను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యనగర్ కాలనీ అధ్యక్షుడు ఎన్.సంజీవరెడ్డి, కార్యదర్శులు శేషం, రామాచారి, సురేష్, రఘు, కొలరాజు, ప్రసాద్, సాంబశివరావు, సుబ్రమణ్యం, వర్గీస్, తదితరులు పాల్గొన్నారు.

తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

మేడ్చల్, జనవరి 10 : మేడ్చల్ మండలం, రావల్‌కోల్ గ్రామ పరిధిలోని గూడెంగడ్డ తండా, దొంగల గుట్ట తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి నరేశ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గూడెంగడ్డ తండా, దొంగల గుట్ట తండాల్లో దాదాపు 400 మంది జనాభా నివసిస్తున్నారని, రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో ఈ దారిలో ఆర్టీసీ బస్సు వచ్చేదని, రోడ్డు పాడవడంతో బస్సు రావడం లేదన్నారు. గిరిజనుల బాధలను గుర్తించి, రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తండాకు చెందిన మహిళలు తేజవత్ శారద, బానోత్ సుజాత, తేజవత్ కమల, తేజవత్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సహకారం : ఎమ్మెల్యే కాలేరు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10 : ఎదులాబాద్ గ్రామంలో నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఘట్‌కేసర్ మండల పరిధి, ఎదులాబాద్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని ఆ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం అంబర్‌పేట్ ఎమ్మెల్యే వెంకటేశ్ నివాసంలో ఆయనను కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే వెంకటేశ్‌ను కలిసిన వారిలో బాలరత్నం, లింగం, రామకృష్ణ, నర్సింగ్ రావు, రామకృష్ణ, శ్రీనాథ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు

ఉప్పల్, జనవరి 10 : నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో బుధవారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ పవన్ కె.సాంబ, కోర్ హెడ్ ఆపరేషన్స్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సుమ మీనన్, వైస్ ప్రిన్సిసాల్ స్వర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావాలి..

శామీర్‌పేట, జనవరి 10 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షణీయమని ఎంఈవో వసంతకుమారి, కౌన్సిలర్ రాజ్‌కుమార్‌యాదవ్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రౌండ్ టేబుల్‌వారి సౌజన్యంతో నిర్మించిన తరగతి గదులను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ఇంకా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ స్పాన్సర్స్ జితేందర్‌సింగ్, చేతన్ దేవ్ సింగ్, ఆదర్శకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణశ్రీ, ఉపాధ్యాయులు వాణి, అరుణకుమారి, నిర్మల, మంజూల, సుశీల పాల్గొన్నారు.

ముగిసిన ప్రజాపాలన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలలో భాగంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి అయినట్లు ఎంపీడీవో అరుణా రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని 11 గ్రామాల్లో 11,759 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పూర్తిగా నమోదు చేసినట్లు తెలిపారు. ఎంపీవో నందకిశోర్, పంచాయతీ కార్యదర్శులు కవిత, శశికుమార్, సునీత, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, నరేశ్ మల్లారెడ్డి, లింగారెడ్డి, రామ్మోహన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగ సేవాసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రామంతాపూర్, జనవరి 10 : పాతరామంతాపూర్ మాదిగ సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు , నాయకులు జంగయ్యముస్తాక్, శ్రీకాంత్ గౌడ్, శాగ రవీందర్, జహంగీర్, సూరంశంకర్, చాంద్‌పాష, ప్రశాంత్‌గౌడ్, ఆలె రమేశ్, జైనవీన్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మౌలాలిలో ముగ్గుల పోటీలు

మల్కాజిగిరి, జనవరి 10 : మౌలాలిలో బీఆర్ఎస్ నాయకుడు వంశీ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనందరావు, కిరణ్‌కుమార్, అన్నమ్మ, లలిత, ఫాతిమా, విజయ, షాహీన్, రాజేశ్వరి, సువార్త, రాజు, పాషా, పరమేశ్, మణికంఠ, మధు, నిర్మల, నర్సింహా, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 10 : తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం కోసం 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహాత్మ జ్యోతిబా పూలే వెనకబడిన గురుకుల పాఠశాలల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ మాధవరం శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినీవిద్యార్థులు ఈ నెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు ఏదైన గురుకుల పాఠశాలను లేదా HTTPS://TGCET.CGG.GOV.IN వెబ్ సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రతి కాలనీలో.. అభివృద్ధి పనులు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 10 : ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు ఓల్డ్ విలేజ్‌లో రూ.10లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లోని ప్రతి గల్లీలో సీసీ, బీటీ రోడ్లు, అంతర్గత మురికి కాలువలు, ఇంటింటికి నల్లా పనులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, హరిబాబు, నాయకులు కృష్ణారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మరికొంత సమయం ఇవ్వండి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కేఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, జనవరి 10 : మల్కాజిగిరి నియోజకవర్గంలోని పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతంనగర్ ఐఎన్‌నగర్ కాలనీలోని శ్రీ జయగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు చెందిన దాదాపు తొమ్మిది ఎకరాల భూమిలో గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. అయితే బుధవారం ట్రిబునల్ కోర్టు తీర్పు ప్రకారం దేవాదాయశాఖ ఎండోమెంట్ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో అందులో నివాసముంటున్న ఇండ్లకు తాళాలు వేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొనడంతో స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఉన్నతాధికారులతో చర్చించారు. మరికొంత సమయం ఇవ్వాలని, స్థానికులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. కార్పొరేటర్లు మేకల సునితా రాము యాదవ్, ఏకే.ముఠగేశ్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, మేకల రాము యాదవ్, సిద్దిరాములు, బైరు అనిల్, కేబుల్ రమేశ్, ఢిల్లీ పరమేశ్, రాజేశ్, శ్రీనివాస్, ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తిచేయాలి

మల్కాజిగిరి, జనవరి 10 : అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను అభినందించిన ఎమ్మెల్యే అనంతరం ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయిన పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేసి ప్రారంభించాలని కోరారు. బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కేఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, ముప్పుడి మధుకర్, రావుల అంజయ్య, ఢిల్లీ పరమేశ్, షేక్ నయీమ్, యూసుఫ్, హిమాకర్, జహీర్, షహీద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని పూర్తి చేయకుంటే క్రిమినల్ కేసులు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 10 : ఈ నెల 31లోపు బకాయిలు ఉన్న సీఎంఆర్ పూర్తి చేయాలని రైస్ మిల్లర్ల యజమానులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పౌర సరఫరాల అధికారులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి.రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

బాలలకు బంగారు భవిష్యత్తునిద్దాం

జవహర్‌నగర్, జనవరి 10 : బాల్య వివాహాలను నివారించి బాలలకు బంగారు భవిష్యత్తునిద్దామని జవహర్‌నగర్ సీఐ సీతారాం అన్నారు. లైంగిక వేధింపులు, డ్రగ్స్ నివారణపై జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బాలాజీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

మేడ్చల్ జిల్లా జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి

శామీర్‌పేట, జనవరి 10 : ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. శామీర్‌పేటలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంపై మండల, జిల్లా స్థాయిలో అధికారులతో చర్చించి, శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సర్వసభ్య సమావేశాలకు అధికారులు ఖచ్చితంగా హాజరుకావాలని అన్నారు. గత జిల్లా, మండల స్థాయి సమావేశాల్లో రెవెన్యూ, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులు రాలేదని అన్నారు. రాత్రి సమయాల్లో 12 గంటల వరకు రిజిస్ట్రేషన్లు చేసే తాసీల్దార్‌కు సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి కనీసం 3 గంటలు కేటాయించలేరా అని ప్రశ్నించారు. ఇకపై జరగబోయే సర్వసభ్య సమావేశాలకు ప్రతి శాఖ నుంచి అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. ప్రజా పాలనతో ప్రభుత్వం ముందుకు పోతుందని, త్వరలోనే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలను ప్రజలకు అందిస్తామన్నారు. ఇరిగేషన్, హెచ్ఎండీపీ శాఖల సమన్వయంతో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వెంటనే మండల కార్యాలయాల సముదాయం వద్దకు తరలించి, ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేయాలని సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనిత లాలయ్య, వైస్ ఎంపీపీ సుజాతతిరుపతిరెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో వాణి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా, జనవరి 10 : జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప్పల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప